నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
21 మే 2025
పేజీలు 8
nipuna
Every Wednesday Free Suppliment

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

పెట్రోకెమికల్స్ కోర్సులు @ సీపెట్

మీరు పదోతరగతి, డిప్లామా లేదా డిగ్రీ ఉత్తీర్ణులయ్యారా? కోర్సు పూర్తి కాగానే చక్కటి ప్లేస్‌మెంట్స్ రావాలనుకుంటున్నారా? రొటీన్‌కు భిన్నంగా మంచి కెరీర్‌లో ప్రవేశించాలనుకుంటున్నారా అయితే ఈ సమాచారం మీ కోసమే.. సీపెట్ అందిస్తున్న ఆయా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే సీపెట్ అడ్మిషన్ టెస్ట్ వివరాలు సంక్షిప్తంగా.....

సీపెట్

భారత ప్రభుత్వానికి చెందిన కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్ విభాగం, మినిస్ట్రీ ఆఫ్ కెమికల్ అండ్ ఫర్టిలైజర్స్ శాఖ పరిధిలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్). 1968లో ఈ సంస్థను ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన ఈ సంస్థ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్, టెక్నాలజీలో ప్రావీణ్యం కలిగిన నిపుణులను, మానవ వనరులతోపాటు ఎంట్రప్రెన్యూర్‌షిప్ క్వాలిటీస్ కలిగిన వారిని తయారు చేయడానికి ఏర్పాటు చేసిన సంస్థ ఇది.

ఆఫర్ చేస్తున్న కోర్సులు- అర్హతలు

1. **డిప్లామా ఇన్ ప్లాస్టిక్ మౌల్డ్ టెక్నాలజీ (డీపీఎంటీ)**
   కాలవ్యవధి: మూడేండ్లు
   అర్హతలు: పదోతరగతి
   వయస్సు: గరిష్ఠ వయోపరిమితి లేదు
2. **డిప్లామా ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ (డీపీటీ)**
   కాలవ్యవధి: మూడేండ్లు
   అర్హతలు: పదోతరగతి
   ఎటువంటి వయోపరిమితి లేదు
3. **పోస్ట్ డిప్లామా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ డిజైన్ విత్ క్యాడ్/క్యామ్ (పీడీ-పీఎండీ విత్ క్యాడ్/క్యామ్)**
   కాలవ్యవధి: ఏడాదిన్నర (మూడు సెమిస్టర్లు)
   అర్హతలు: మూడేండ్ల ఫుల్‌టైం డిప్లామా (మెకానికల్/పాలిమర్ లేదా ప్లాస్టిక్స్, టూల్/ప్రొడక్షన్ లేదా మెకట్రానిక్స్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
4. **పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లామా ఇన్ ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్ (పీజీడీ-పీపీటీ)**
   కాలవ్యవధి: రెండేండ్లు (నాలుగు సెమిస్టర్లు)
   అర్హతలు: మూడేండ్ల సైన్స్ డిగ్రీ (ఫుల్‌టైం)
   ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి లేదు

సీపెట్ క్యాంపస్‌లు

అహ్మదాబాద్	అమృత్‌సర్	ఔరంగాబాద్
బద్ది	బాలాసోర్	భోపాల్
భువనేశ్వర్	చంద్రాపూర్	చెన్నై
డెహ్రాడూన్	గువాహటి	హాజీపూర్
హల్దియా	హైదరాబాద్	ఇంఫాల్
జైపూర్	కొచ్చి	లక్నో
మదురై	ముర్తల్	మైసూర్
రాయపూర్	రాంచీ	కోర్బా
విజయవాడ	అగర్తలా	గ్వాలియర్
వారణాసి	భగల్‌పూర్	

ఎంపిక విధానం

ఎంట్రన్స్ టెస్ట్ ఆధారంగా

- ఎంట్రన్స్ టెస్ట్‌లో జనరల్ నాలెడ్జ్ (స్పోర్ట్స్, హిస్టరీ, పాలిటిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, కరెంట్ అఫైర్స్ తదితరాలు), సైన్స్, ఇంగ్లిష్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయాలజీ, మ్యాథ్స్ తదితరాలు, ప్లాస్టిక్స్, పాలిమర్స్, టూల్స్ రూం తదితరాలు

ప్లేస్‌మెంట్స్

- 2020లో 87 శాతం, 2021లో 91 శాతం, 2022లో 89 శాతం, 2023లో 92 శాతం, 2024లో 90.50 శాతం ప్లేస్‌మెంట్స్ వచ్చాయి.

రిక్రూటర్స్

- టాటా, రిలయన్స్, వోల్టాస్, ఎల్ అండ్ టీ, హుండాయ్, విండ్ వరల్డ్, మదర్‌సన్, ఐఎఫ్‌బీ, మారుతీ సుజుకీ, పిడిలైట్, ఏషియన్ పెయింట్స్, బటర్‌ఫ్లై తదితర కంపెనీలు రిక్రూట్ చేసుకుంటాయి.

✍ కేశవపంతుల వేంకటేశ్వరశర్మ

ముఖ్యతేదీలు

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: మే 29
సీపెట్ అడ్మిషన్ టెస్ట్: జూన్ 8
పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://www.cipet.gov.in